క్లుప్తంగా

ఇక్బాల్ మినార్‌ను పునర్‌నిర్మించాలి

న్యూశాయంపేట : వరంగల్ పోచమ్మమైదాన్ సెంటర్‌లో నిర్లక్ష్యానికి గురవుతున్న ఇక్బాల్ మినార్‌ను పునర్‌నిర్మించాలని కోరుతూ మంత్రి కొండా సురేఖకు వరంగల్‌కు చెందిన ఉర్దూ కవులు, కళాకారులు, రచయితలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. ఎల్‌బీనగర్‌లో అభివృద్ధి పనుల శంకుస్థాపనకు విచ్చేసిన మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్‌కు మినార్ నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారని కళాకారులు తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

మడికొండ : సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని మడికొండ ఎస్సై రాజ్‌కుమార్ అన్నారు. మంగళవారం పోలీసు కమిషనర్ ఉత్తర్వుల మేరకు మడికొండ పరిధిలోని రైల్వేకోచ్ ఫ్యాక్టరీ ఉద్యోగులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు సేఫ్టీ నియమ నిబంధనలు పాటించాలన్నారు.

స్థలాన్ని పరిరక్షించాలి

ఖిలా వరంగల్ : అన్యాక్రాంతమవుతున్న 433 గజాల హనుమాన్ వ్యాయామశాల స్థలాన్ని పరిరక్షించాలని, భావితరాలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని వ్యాయామశాల ప్రతినిధి పుట్ట రాజేశ్వర్ కోరారు. మంగళవారం పడమరకోటలోని పద్మశాలి కమ్యూనిటీ హాల్ భవనంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాటాడుతూ యువతకు ఉపయోగపడేలా వ్యాయామశాలను పునరుద్ధరించాలన్నారు.

డీఈఓకు వినతి

కేయూ క్యాంపస్: జిల్లాలో అనుమతి లేకుండా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలలను మూసివేయాలని యూఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం హనుమకొండలో డీఈఓ వాసంతికి విన్నవించి వినతి పత్రం అందజేశారు. యూఎస్ఎఫ్ఐ జిల్లాకార్యదర్శి రాజేష్‌నాయక్,పట్టణ సెక్రటరీ రాకేష్, బాధ్యులు ఉన్నారు.

డిప్యూటీ మేయర్‌పై అవిశ్వాసం ఎందుకు పెట్టరూ?

వరంగల్ అర్బన్ : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 13 నెలలు గడిచినా బీఆర్ఎస్ పార్టీకి చెందిన డిప్యూటీ మేయర్‌ను ఎందుకు కొనసాగిస్తున్నారంటూ కాజీపేటకు చెందిన ఓ కార్పొరేటర్ వ్యాఖ్యలు వాట్సాప్‌లో వైరల్ అవుతున్నాయి. కౌన్సిల్‌లో కావాల్సిన సభ్యుల సంఖ్య బలం ఉన్నా ఎందుకు మంత్రులు, ఎమ్మెల్యేలు పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్‌లో అర్హులైన కార్పొరేటర్లు డిప్యూటీ మేయర్ పదవి కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు పునరాలోచించాలని విజ్ఞప్తి చేయడంపై తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

వేతనాలు చెల్లించాలి

హన్మకొండ అర్బన్ : జిల్లాలో ఎస్ఆర్‌డీఎస్ (ఎంజీఎన్ఆర్‌ఈజీఏ) ఉద్యోగుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని ఎస్ఆర్‌డీఎస్ ఉద్యోగుల జిల్లా జేఏసీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం వారు డీఆర్‌డీఓ మేన శ్రీను కలిసి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ పే స్కేల్ అమలు చేయకపోగా గత నవంబర్-2024 నుంచి పెండింగ్‌లో ఉన్న 3 నెలల వేతనాలను ప్రభుత్వం విడుదల చేయలేదన్నారు.

సొసైటీ వద్దు..

వరంగల్ : తెలంగాణలోని ప్రభుత్వ ఆస్పత్రులు, డిస్పెన్సరీస్‌లను సొసైటీల ఆధీనంలోకి తీసుకొచ్చేందుకు చేస్తున్న ప్రయత్నాలను ప్రభుత్వం విరమించుకోవాలని కాశిబుగ్గలోని ఈఎస్ఐ డిస్పెన్సరీ డాక్టర్ సత్యం అన్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ మంగళవారం నల్లబ్యాడ్జీలు ధరించి ఉద్యోగులు డిస్పెన్సరీ ఎదుట నిరసన తెలిపారు. డాక్టర్ సత్యం, కె.స్వర్ణలత, శశాంక్‌కుమార్, కళావతి, మంజుల, సృజన, సుదర్శన్, సారంగపాణి పాల్గొన్నారు.

బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి

న్యూశాయంపేట : కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ప్రజాయుద్ధనౌక గద్దర్‌పై చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి టి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మంగళవారం హనుమకొండ పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి కె.భిక్షపతి అధ్యక్షతన జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.

హన్మకొండ: గద్దర్‌ను అవమానించేలా వ్యాఖ్యలు చేసిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని గద్దర్ విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ డిమాండ్ చేసింది. అంబేడ్కర్ విగ్రహం వద్ద ధర్నా చేశారు. గద్దర్ విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ ప్రతినిధులు మాట్లాడారు.

నయీంనగర్: గద్దర్‌పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా హనుమకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కెఆర్.దిలీప్ రాజ్ ఆధ్వర్యంలో మంగళవారం కేయూ జంక్షన్‌లో బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కార్తీక్, కర్ర హరీష్‌రెడ్డి, వరుణ్, రేవంత్, తరుణ్, వీర సుధాకర్, భానుప్రసాద్, పాల్గొన్నారు.

కోటలో నిత్యశ్రామికులు మహిళలే

- వారి శ్రమ స్ఫూర్తిదాయకం
- 35 రోజుల్లో ఆకుకూరలు కోతకు సిద్ధం



కోతకు సిద్ధమైన పాలకూర తోటలు

ఖిలా వరంగల్ : ఖిలావరంగల్ కోట నాడు కాకతీయ రాజులు రాజ్యమేలితే.. నేడు కార్మికుల కోటగా మారింది. నగర ప్రజలకు పని వారు కావాలన్నా, తాజా తాజా ఆకుకూరలు కావాలంటే త్రికోట ప్రజలే గుర్తుకు వస్తారు. ఆకుకూరలు పండించే మహిళల శ్రమే ఆ కుటుంబాలకు ప్రధాన జీవనాధారంగా మారింది. ఒక్కొక్కరికి 5 గంటల నుంచి 10 గుంటల లోపు భూమి ఉంటోంది. భూమిలేని మహిళలు ఐదు గుంటలు కౌలుకు తీసుకుని చిన్న మడులు చేసి స్వయంగా సాగు చేపడుతుంటారు. దుబ్బనేలలో సాగుచేసే ఆకుకూరలు రుచిగా ఉంటుందని నగరవాసులు చెబుతుంటారు. ఇక్కడి నుంచి ఆకుకూరలు తీసుకొని వరంగల్ కూరగాయల మార్కెట్‌కు వెళ్లి విక్రయిస్తుంటారు.

ఆకుకూర ధరలు..

ఆకుకూర తోటలు 35 రోజుల్లో కోతకు సిద్ధమవుతాయి. వివిధ రకాల ఆకుకూర తోటలు కట్టలుగా కట్టి మార్కెట్‌కు వెళ్లడానికి సిద్ధం చేస్తారు. మార్కెట్‌లో సుక్కకూర కిలో. రూ.80, పాలకూర రూ.100లు, కలగూర రూ. 60, బచ్చలికూర రూ.100, కొంగూర 100 కట్టలకు రూ. 80లు, కొత్తిమీర కిలో రూ. 60లు వరకు ధర పలుకుతున్నాయి.

రోజంతా పనిచేస్తాం..



పచ్చటి పంట చేనులో పనిచేయడం ఆనందాన్ని ఇస్తుంది. కష్టాన్ని మర్చి ఇంటి బాధలను పక్కన పెట్టి రోజంతా పనులు చేస్తుంటాం. మధ్యాహ్నం వేళ మహిళలందరం కలిసి సరదాగా భోజనం చేస్తాం. చల్లటివాతావరణం, పచ్చని పైర్ల మధ్య ఆరోగ్యకరమైన జీవితాన్ని గడుపుతాం. – కళావతి, మధ్యకోట

ఏజే మిల్లు స్థలాన్ని రక్షించాలి

- కార్మిక, ప్రజా పోరాటాల సంఘాల నేతల ధర్నా



వరంగల్ చౌరస్తాలో ధర్నా చేస్తున్న కార్మిక, ప్రజా సంఘాల నాయకులు

వరంగల్ చౌరస్తా : వరంగల్ వెంకట్రామా థియేటర్‌కు సమీపంలో అజంజాహి మిల్లు యూనియన్ భవనాన్ని కూల్చివేసి, స్థలాన్ని ఆక్రమించిన వ్యాపారి, అందుకు సహకరించిన వ్యక్తులను అరెస్టు చేయాలని కార్మిక, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం వరంగల్ చౌరస్తాలో ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూ, సీఐటీయూ, ప్రజాసంఘాల నాయకులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇద్దరు వ్యాపారులు ఏజే మిల్లు ఆఫీస్‌పై దౌర్జన్యంగా కూల్చివేసి ఆఫీసులో ఉన్న వస్తువులు, బీరువాలను బెంచీలను, యూనియన్‌కు సంబంధించిన పత్రాలను ఆర్థిక సంబంధించిన డాక్యుమెంట్లను ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. గ్రేటర్ వరంగల్ పరిధిలో ఉన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు కార్మిక, ప్రజా సంఘాలకు అండదండగా నిలువాలని డిమాండ్ చేశారు. యూనియన్ అధ్యక్షుడు ఇనుముల శ్రీను, ప్రధాన కార్యదర్శి ఆరెల్లి కృష్ణ, వివిధ సంఘాల నేతలు ఖాసీం, ప్రతాప్, అప్పారావు పాల్గొన్నారు.

స్థల కబ్జాపై చర్య తీసుకోవాలి

వరంగల్ అర్బన్ : నగరంలో ఇద్దరు వ్యాపారులు వ్యాపార, వాణిజ్య సంస్థల బహుళ నిర్మాణాలపై, ఏజే మిల్లు యూనియన్ భవన స్థలం కబ్జాపై చర్యలు తీసుకోవాలని పలు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో కమిషనర్ అశ్విని తానాజీ వాకడేను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో చెరువుల, భూముల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల లక్ష్మణ్, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్, మా నాన్న అజంజాహి మిల్లు కార్మిక సంఘం కన్వీనర్ ఆకెన వెంకటేశ్వర్లు కాశిబుగ్గ జేఏసీ అధ్యక్షుడు కొణతం కృష్ణ, తెలంగాణ ప్రజా ఫ్రంట్ కో-కన్వీనర్ రామాదేవి, పౌర హక్కుల సంఘం నాయకుడు కాంపెల్లి ప్రవీణ్, పీడీఎం జిల్లా అధ్యక్షుడు గుడికందుల క్రాంతికుమార్ ఉన్నారు.

కులదురంహకార హత్యను అరికట్టాలి

హన్మకొండ : సూర్యాపేట జిల్లాలో దళిత యువకుడు వడ్లకొండ కృష్ణ అలియాస్ మాల బంటి (32)ని కులదురంహకార (పరువు)హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు రౌతు రమేశ్ కుమార్ డిమాండ్ చేశారు. సూర్యాపేటలోని మామిండ్లగడ్డ ప్రాంతంలో కృష్ణను తాళ్లగడ్డలోని గౌడ కులానికి చెందిన యువతిని 5 నెలల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడని ఆయన ఒక ప్రకటనలో వివరించారు. వీరు ప్రేమ వివాహం చేసుకుంటారనే సమాచారంతో భార్గవి తండ్రి సైదులు, సోదరుడు నవీన్ కులాంతర వివాహన్ని అడ్డుకోవడానికి ఓ కానిస్టేబుల్‌తో వివాహనిశ్చయానికి యత్నించగా యువతి తన ఇంటి నుంచి వచ్చి కృష్ణను పెళ్లి చేసుకుందన్నారు. హంతకులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి, నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

సర్వే చేసి అర్హులకు స్థలాలు కేటాయించాలి

వరంగల్ : వరంగల్ 14వ డివిజన్ ఏనుమాముల రెవెన్యూ గ్రామ పరిధిలోని ప్రభుత్వ స్థలాలను సర్వే చేసి అర్హులకు కేటాయించాలని డివిజన్‌కు చెందిన పలువురు మంగళవారం వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో 4 చెరువు శిఖాల్లో సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఫేజ్-1, 2లో పేదలకు నివేశన స్థలాలు కేటాయించారని తెలిపారు. ఈ స్థలాల్లో ఒక్కరు కూడా స్థానికులు కాదని ఈ విషయాన్ని గుర్తించి సర్వే చేసి ఏనుమాముల ప్రజలకు న్యాయం చేయాలని కోరారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ : హనుమకొండలోని పలు ప్రాంతాల్లో ఈ నెల 29న (బుధవారం) విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డీఈ జి.సాంబరెడ్డి తెలిపారు. శ్రీనగర్ కాలనీ, పోచమ్మకుంట, ఫైన్ ఫంక్షన్ హాల్ ప్రాంతంలో ఉదయం 10 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నాలెడ్జ్.. బంగారు గనులతో సమానం

- వరంగల్ ఎంపీ కడియం కావ్య



మాట్లాడుతున్న ఎంపీ కడియం కావ్య

హన్మకొండ: సీనియర్ సిటిజన్స్ నాలెడ్జ్ భవిష్యత్ తరాలకు బంగారు గనులతో సమానమని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. మంగళవారం నక్కలగుట్టలో రిటైర్డ్ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెన్షనర్స్ డే, 2025 డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఎంపీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఒక పుస్తకం చదివితే వందేళ్ల చరిత్ర తెలుస్తోందని, వందేళ్ల జీవితాన్ని చూడాలంటే ఇలాంటి పెద్ద వాళ్ల అనుభవం, వారు చెప్పే సూచనలు సలహాల ద్వారా నేర్చుకోవచ్చన్నారు. 30 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న వరంగల్ జిల్లా సమస్యలు కాంగ్రెస్ పాలనలో ఒక్కొక్కటిగా పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తున్నాన్నారు. ఎంపీ ఫండ్స్ నుండి క్రీడా సామాగ్రి సమకూరుస్తానన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ కాలేజీ టీచర్స్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రెసిడెంట్ పులి సారంగపాణి, స్టేట్ ప్రెసిడెంట్ సిహెచ్.విద్యాసాగర్, నాయకులు రమేష్, సత్యనారాయణ, మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

మహా ప్రదర్శనను విజయవంతం చేయాలి

హన్మకొండ: ఎస్సీ వర్గీకరణ చేయాలనే డిమాండ్‌కు ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో నిర్వహించనున్న లక్ష డప్పులు... వేల గొంతుల మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహాసేనా రాష్ట్ర అధ్యక్షుడు కొంగర అనిల్, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు దామెర కరుణ పిలుపునిచ్చారు. మంగళవారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహాసేనా రాష్ట్ర మహిళ విభాగం అధ్యక్షురాలు దామెర కరుణ ఆధ్వర్యంలో హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు డప్పులతో ర్యాలీ తీశారు.

జూగుల్ ఫెస్ట్‌లో వెల్లివిరిసిన సృజనాత్మకత

దేశాయిపేట: ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలలు, పాఠశాల విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు సీకేఎం ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన జూగుల్ ఫెస్ట్-25 పోటీల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతను చాటుకున్నారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.శశిధర్‌రావు అన్నారు.

యూజీసీ పే స్కేల్‌ను అమలు చేయాలి

కేయూ క్యాంపస్ : యూనివర్సిటీ కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లకు యూజీసీ పే స్కేల్‌ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆల్ యూనివర్సిటీస్ స్టేట్ కో ఆర్డినేషన్ ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం కేయూలో పరిపాలనా భవనం, కో-ఎడ్యూకేషన్ ఇంజినీరింగ్ కళాశాల, హనుమకొండలోని యూనివర్సిటీ మహిళా కళాశాలలో, ఆర్ట్స్‌అండ్ సైన్స్ కళాశాల వద్ద వేర్వేరుగా ఆయా కళాశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.

యూజీసీ ప్రతిపాదనలు వెనక్కి తీసుకోవాలి

ఖిలా వరంగల్ : సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్న యూజీసీ గైడ్ లైన్స్‌ను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శరత్ డిమాండ్ చేశారు. మంగళవారం శివనగర్‌లోని సీపీఐ తమ్మెర భవనంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు.

నాయీబ్రాహ్మణులకు సీట్లు కేటాయించాలి

నయీంనగర్ : నాయీ బ్రాహ్మణులకు రాజకీయంగా సీట్లు కేటాయించడంలో ప్రధాన పార్టీలు తగిన ప్రాధాన్యం కల్పించడం లేదని వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీ అయితే ప్రాతినిధ్యం కల్పిస్తుందో వారికే మా మద్దతు ఉంటుందని ఆ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ రాజేందర్ తెలిపారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు శ్యామ్‌యాదవ్, రాజేందర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 2న వరంగల్‌లో జరగనున్న బీ సీ యుద్ధభేరి సభను విజయవంతం చేయాలన్నారు.

ఫార్మసీ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

హన్మకొండ : విద్యార్థిని సాయి చంద్రిక ఆత్మహత్యకు కారణమైన వాగ్దేవి ఫార్మసీ కళాశాలపై చర్యలు తీసుకోవాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆరేగంటి నాగరాజు గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం నయీంనగర్‌లోని వాగ్దేవి కళాశాల ఎదుట బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఆత్మహత్యయత్నాన్ని కప్పిపుచ్చిన కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాసి, విద్యార్థిని కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.

రెండు ఆటోలు ఢీ..ఇద్దరికీ తీవ్ర గాయాలు

మామునూరు : వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై అతివేగంగా అజాగ్రత్తగా వెళ్తున్న రెండు ఆటోలు ఎదురెదురుగా ఢీకొనడంతో డ్రైవర్లు ఇద్దరికి తీవ్రగాయాలైన ఘటన మంగళవారం ఉదయం మామునూరులో జరిగింది. ఖిలా వరంగల్ మండలం మామునూరుకు చెందిన ఆటోడ్రైవర్ నల్ల ప్రభాకర్ ఆటో తీసుకుని వరంగల్ వైపు బయల్దేరగా .. వరంగల్ నుంచి మామునూరు వైపు ఆటోలో బయల్దేరిన మామునూరు కేపీఆర్ కాలనీకి చెందిన ఆటోడ్రైవర్ పన్నటి విష్ణు అ జాగ్రత్తగా ప్రయాణిస్తూ మామునూరులో రెండు ఆటోలు ఎదురెదురుగా బలంగా ఢీకొన్నాయి. దీనితో ఇద్దరు డ్రైవర్లకు తీవ్రగాయాలయ్యాయి. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించినట్లు తెలిసింది.

రేషన్ బియ్యం పట్టివేత

వరంగల్ క్రైం : ప్రభుత్వం పేదలకు పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యంను అక్రమంగా తరలిస్తున్న ఆటోను టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు. మంగళవారం హనుమకొండ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఈద్గా బొక్కలగడ్డ దగ్గర రేషన్ షాపు నుంచి నేరుగా గన్నీ బ్యాగ్‌లలో ఉన్న రూ. 25 వేల విలువ గల 10 క్వింటాళ్ల బియ్యం పట్టుబడినట్లు తెలిపారు. కరీంనగర్‌కు చెందిన సాంబరాజును అరెస్టు చేయగా రేషన్ డీలర్ సుభద్ర, ప్రభాకర్‌లు పరారీలో ఉన్నట్లు తెలిపారు.

గంజాయి సేవిస్తున్న ఇద్దరి అరెస్టు

వరంగల్ క్రైం: సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి సేవిస్తున్న ఇద్దరు యువకులను అరెస్టు చేసినట్లు సుబేదారి సీఐ సత్యనారాయణరెడ్డి తెలిపారు. మంగళవారం హౌసింగ్‌బోర్డు కాలనీ దగ్గర గంజాయి సేవిస్తున్న వచ్చిన పక్కా సమాచారంతో అక్కడ తనిఖీలు చేయగా 150 గ్రాముల గంజాయి ప్యాకెట్‌తో దిలీప్, సాయి పట్టుబడినట్లు తెలిపారు. వీరికి గంజాయిని నాగ్‌పూర్ నుంచి తీసుకొచ్చి అమ్మిన మనోహర్ పరారీలో ఉన్నట్లు సీఐ తెలిపారు.

అక్రమ మద్యం స్వాధీనం

వరంగల్ : గిర్మాజీపేట, లక్ష్మీపురంలోని పలువురి ఇళ్లలో అక్రమంగా నిల్వచేసిన రూ.29, 420ల విలువైన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఇంతేజార్‌గంజ్ సీఐ షుకూర్ తెలిపారు. ఎలాంటి అనుమతి లేకుండా నిల్వ చేసి న కోమల, జ్యోతి, లత, భాగ్యలపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

నేడు బాలవికాసలో మహిళా మహాసభ

కాజీపేట రూరల్ : కాజీపేట ఫాతిమానగర్ బాలవికాస సెంటర్‌లో బుధవారం సుస్థిర వ్యాపారం-మహిళా వికాసం అనే అంశంపై రాష్ట్ర స్థాయి మహిళ మహాసభ జరుగనుందని మంగళవారం బాల వికాస పీఆర్వో శివరాం తెలిపారు. మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, నగరమేయర్ పాల్గొంటున్నట్లు తెలిపారు.

యుపీఎస్ వర్తింపు విరమించుకోవాలి

వరంగల్ : కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 1 నుంచి యునైటెడ్ పెన్షన్ స్కీం అమలు చేసేందుకు నిర్ణయాలను విరమించుకోవాలని వరంగల్‌లోని అనంతలక్ష్మీ ఆయుర్వేద కళాశాల, వైద్యశాల ఉద్యోగులు డిమాండ్ చేశారు. మంగళవారం కళాశాల, ఆస్పత్రిలో నిరసన వ్యక్తం చేయడమే కాకుండా యుపీఎస్‌కు సంబంధించిన పత్రాలను దహనం చేశారు.

మంత్రి పరామర్శ

ఖిలా వరంగల్: వరంగల్ రంగశాయిపేటకు చెందిన మాజీ కార్పొరేటర్ బొలుగొడ్డు సారయ్య సతీమణి విమలాదేవి సోమవారం అనారోగ్యంతో మృతి చెందగా మంత్రి కొండా సురేఖ మంగళవారం విమలాదేవి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు.

సమావేశాలను విజయవంతం చేయాలి

కేయూ క్యాంపస్ : భద్రాచలంలో ఫిబ్రవరి 4, 5వ తేదీల్లో జరిగే పీడీఎస్‌యూ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బినర్సింహారావు పిలుపునిచ్చారు. మంగళవారం కేయూలోని మొదటి గేట్ వద్ద వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.

సకాలంలో పనులు పూర్తి చేయాలి

హన్మకొండ : కాంట్రాక్టర్లు సకాలంలో పనులు పూర్తి చేయాలని ఎన్పీడీసీఎల్ చైర్మన్, ఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండ నక్కలగుట్టలోని టీజీ ఎన్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ 2025 డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

ఖిలా వరంగల్ : కరీమాబాద్‌లోని వీరజవాన్ సతీష్ విగ్రహం వద్ద వరంగల్ జిల్లా ఆరెకటిక సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

డీఈఓ కార్యాలయంలో..

విద్యారణ్యపురి : రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ హనుమకొండ జిల్లా శాఖ రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను మంగళవారం డీఈఓ ఆఫీస్‌లో పాఠశాల విద్యాశాఖ ఆర్‌జేడీ సత్యనారాయణరెడ్డి, డీఈఓ వాసంతి ఆవిష్కరించారు.

నూతన ముసాయిదాను ఉపసంహరించుకోవాలి

- కుర్తా సమావేశం డిమాండ్



మాట్లాడుతున్న ప్రొఫెసర్ సదానందం

కేయూ క్యాంపస్ : యూనివర్సిటీల్లో వైస్ చాన్స్‌లర్ల నియామకాలపై యూజీసీ నూతన ముసాయిదాను ఉపసంహరించుకోవాలని మంగళవారం కేయూలోని సెనేట్ హాల్‌లో నిర్వహించిన కేయూ రిటైర్డ్ ఆచార్యుల అసోసియేషన్ (కుర్తా) సమావేశం డిమాండ్ చేసింది. కేయూ రిటైర్డ్ ఆచార్యుల అసోసియేషన్ సర్వసభ్య సమావేశం అధ్యక్షుడు ప్రొఫెసర్ సదానందం అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా కుర్తా బాధ్యులు, పలువురు రిటైర్డ్ ఆచార్యులు మాట్లాడుతూ యూజీసీ యూనివర్సిటీలపై రూపొందించిన ముసాయిదాను వ్యతిరేకిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీలపై పెత్తనం చెలాయించేందుకు యూజీసీని రూపొందించి మార్గదర్శకాలను వ్యతిరేకించాల్సిన అవసరం ఉందన్నారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా వీసీల నియామకాల్లో మెరిట్, పరిశోధనలపరంగా ఉన్న ప్రతిభ కలిగిన వారినే నియమించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సర్వసభ్య సమావేశంలో పలు తీర్మానాలు చేసింది. ఈ సమావేశంలో అకుట్ జనరల్ సెక్రటరీ వి.రవీందర్, కోశాధికారి జి.వీరన్న, ఉపాధ్యక్షుడు ఎర్రగట్టుస్వామి, జాయింట్ సెక్రటరీ సిహెచ్.సమ్మయ్య, బాధ్యులు కృష్ణారెడ్డి, సుధాకర్, కిష్టయ్య లింగమూర్తి, పాపిరెడ్డి, సీతారాంనాయక్, జగన్నాథస్వామి, పురుషోత్తమ్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మరో రెండేళ్లకు గాను కుర్తా నూతన కమిటీలో మళ్లీ అధ్యక్షుడిగా సదానందం, జనరల్ సెక్రటరీగా ప్రొఫెసర్ వడ్డె రవీందర్‌తో పాటు పాత కార్యవర్గాన్నే ఎన్నుకున్నారు.

ఏకాగ్రతకు వ్యాయామం చేయాలి

- సీబీఐ రిటైర్డ్ జేడీ లక్ష్మీనారాయణ

హసన్‌పర్తి: ఏకాగ్రత కోసం ప్రతి రోజు 21 గుంజీలు, 45 నిమిషాలు వ్యాయామం, 1 నుంచి 100 వరకు రివర్స్‌గా లెక్కించడం వంటి కొన్ని మెలకువలు పాటించాలని సీబీఐ రిటైర్డ్ జేడీ లక్ష్మీనారాయణ అన్నారు. స్థానిక గ్రీన్‌వుడ్ పాఠశాలలో సోమవారం రాత్రి 'ఎథిక్ కెరీర్ గైడెన్స్' అంశంపై జరిగిన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి విద్యార్థి పుస్తక జ్ఞానమే కాకుండా ప్రపంచ పరిజ్ఞానం కలిగి ఉండాలన్నారు. కార్యక్రమాన్ని పురస్కరించుకుని మ్యా థ్స్, సైన్స్ ఒ లింపియాడ్‌ల్లో టాపర్లకు సర్టిఫికెట్లు, మెమెంటోలు అందించారు. పాఠశాల డైరెక్టర్ భరద్వాజ్‌నాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో యాజమాన్యవర్గ సభ్యుడు ధర్మారెడ్డి, సైకాలజిస్ట్ శివప్రసాద్, పాఠశాల మేనేజర్ ప్రభుకుమార్, అకాడమిక్ ప్రిన్సిపాల్ నవీన్‌కుమార్, అడ్మినిస్ట్రేటివ్ ప్రిన్సిపాల్ పవన్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ సురేష్‌కుమార్, ఫైనాన్షియల్ ఆఫీసర్ షేక్ రబ్బానీ పాల్గొన్నారు.

బీసీలందరం కలిస్తే రాజ్యాధికారం

- బీసీ నేత సుందర్ రాజు యాదవ్

హన్మకొండ : బీసీలందరం కలిస్తే రాబోయే రోజుల్లో రాజ్యాధికారం ఖాయమని బీసీ నాయకుడు, కుడా మాజీ చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజు యాదవ్ అన్నారు. మంగళవారం రాంనగర్‌లోని బీసీ భవన్‌లో తెలంగాణ గౌడ సంఘం ఆధ్వర్యంలో బీసీల రాజకీయ యుద్ధభేరి మహాసభ సన్నాహక సమావేశం జరిగింది. సమావేశంలో సుందర్‌రాజు యాదవ్ మాట్లాడుతూ ఫిబ్రవరి 2న సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగే బీసీల రాజకీయ యుద్ధభేరి మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యుద్ధభేరి మహాసభ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు రమేశ్ గౌడ్, భూపాలపల్లి, హనుమకొండ, ములుగు జిల్లాల అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్, శ్రీపతి గోపి గౌడ్, తోటకూరి శ్రీకాంత్ గౌడ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్‌యార్డు సమస్యను కౌన్సిల్‌లో వినిపించాలి

మడికొండ : డంపింగ్ యార్డు తీవ్రతపై త్వరలో జరగనున్న కౌన్సిల్ సమావేశంలో 46, 64వ డివిజన్ కార్పొరేటర్లు వినిపించాలని కోరుతూ మంగళవారం కార్పొరేటర్లను కలిసి డంపింగ్‌యార్డు అడ్‌హక్ కమిటీ సభ్యులు వినతిపత్రం అందజేశారు. మడికొండ, రాంపూర్ గ్రామ ప్రజలు డంపింగ్ యార్డు నుంచి వెలువడుతున్న పొగతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కార్పొరేటర్ల దృష్టికి తీసుకెళ్లారు. డంపింగ్ యార్డును ఇక్కడ నుంచి తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మునిగాల సరోజన, ఆవాల రాధికారెడ్డి, మాట్లాడుతూ మా వంతుగా కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతామని హామీ ఇచ్చారు. కార్పొరేటర్లను కలిసిన వారిలో అడ్‌హక్ కమిటీ సభ్యులు రాంగోపాల్‌రావు,కరుణాకర్‌రెడ్డి, మహేందర్, రాజారాం, శ్రీనివాస్,తదితరులు ఉన్నారు.

అవగాహనతోనే ప్రమాదరహిత ప్రయాణాలు

- డీసీపీ పుప్పాల శ్రీనివాస్



మాట్లాడుతున్న డీసీపీ శ్రీనివాస్

కాజీపేట అర్బన్ : మెరుగైన రహదారులతో, రోడ్డు భద్రతపై అవగాహనతోనే ప్రమాద రహిత ప్రయాణాలు సాధ్యమని రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ డీసీపీ పుప్పాల శ్రీనివాస్ తెలిపారు. నిట్ వరంగల్‌లోని సెమినార్ హాల్‌లో మంగళవారం సురక్షిత వ్యవస్థ దృక్పథం -రోడ్డు ప్రమాదాలు అరికట్టడంలో పునాది ప్రక్రియలు అనే అంశంపై ఏర్పాటు చేసిన ఒక్క రోజు వర్క్‌షాప్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నిట్ వరంగల్, లుండ్ యూనివర్సిటీ స్వీడన్ సంయుక్తంగా భారతదేశంలో సురక్షిత వ్యవస్థ దృక్పథం ద్వారా రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టం నివారణకు కేంద్ర ప్రభుత్వ స్పార్క్ స్కీంలో వర్క్‌షాప్‌ను ఏర్పాటు చేసి చర్చించడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో నిట్ ప్రొఫెసర్ సురేష్‌బాబు, నేషనల్ అథారిటీ ఆఫ్ ఇండియా, ట్రాఫిక్ పోలీస్, క్యూబ్ హైవే కన్సల్టెంట్ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు. స్పార్క్ స్కీంలో ఎనిమిది రోజుల వర్క్‌షాప్‌ను న్యానోతెరనాస్టిక్స్ ఫ్రమ్ బేసిక్ పాటిసిపెంట్స్ టు క్లీనికల్ యుటిలిటి అనే అంశంపై సెమినార్‌హాల్‌లో కెనడాలోని ఓటానా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సురేష్‌గద్దె, నిట్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుదీ ముఖ్య అతిథులు హాజరై ప్రారంభించారు.

జర్నలిస్టుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- మంత్రి కొండా సురేఖ



వరంగల్ : మంత్రికి పూలమొక్కను అందజేస్తున్న జర్నలిస్టు సంఘం నాయకులు

వరంగల్ : రాష్ట్రంలోని జర్నలిస్టుల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని రాష్ట్ర అటవీ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. మంగళవారం హనుమకొండ రాంనగర్‌లో మంత్రిని తెలంగాణ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్ 143) హనుమకొండ జిల్లా కార్యవర్గ సభ్యులు కలిసి పూలమొక్కను అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి జర్నలిస్టుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కారిస్తున్నారని తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మస్కపురి సుధాకర్, అర్షం రాజ్‌కుమార్, కోశాధికారి ప్రభాకర్, ఉపాధ్యక్షులు అరెల్లి కిరణ్, చింతల సత్యనారాయణ, సదానందం, శ్యామ్, శ్రీనివాస్, శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శులు సుధాకర్, ఆదర్శ్‌గౌడ్, కర్నాకర్, రాజు, సంపత్ ఉన్నారు.

సీపీని కలిసిన జర్నలిస్టుల నేతలు

వరంగల్ క్రైం: వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాను కమిషనరేట్ కార్యాలయంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (హెచ్143) హనుమకొండ జిల్లా కార్యవర్గం మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసింది. నూతనంగా ఎన్నికైన కమిటీని సీపీ అభినదించారు. జర్నలిస్టులకు పోలీసులతో ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని ఆయన తెలిపారు. త్వరలో పోలీస్ వర్సెస్ జర్నలిస్ట్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ పెట్టుకుందామని సీపీ తెలిపారు.

మార్కెట్ సిబ్బందిపై దాడి అమానుషం

వరంగల్: మహబూబ్‌నగర్ జిల్లా అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి నర్సింహులుతో పాటు సిబ్బందిపై రైతులు దాడి చేయడం అమానుషమని మార్కెట్ ఉద్యోగుల సంఘం నాయకులు జన్ను భాస్కర్, ఉమ్మడి వరంగల్ జిల్లా మార్కెట్ కమిటీ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నాగపురి సారయ్యలు అన్నారు. మంగళవారం ఏనుమాములలోని వరంగల్ మార్కెట్‌లో దాడిని నిరసిస్తూ ఉద్యోగులు నల్లబ్యాడ్జిలను ధరించి నిరసనలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు గిట్టు బాటు ధర రాని పక్షంలో మార్కెట్ కమిటీ చైర్మన్, కార్యదర్శుల దృష్టికి తీసుకువెళ్లి వ్యాపారస్తులతో మాట్లాడి గిట్టుబాటు ధరలు సాధించాలే తప్పా ధరలు తక్కువైన సందర్భంలో నిత్యం శ్రమించే మార్కెట్ అధికారులపై రైతులు దాడికి పాల్పడడం సరికాదని అన్నారు. మార్కెట్లలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి సిబ్బందికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జెడీఎం శ్రీనివాస్, డీడీఎం పద్మావతి, డీఎంఓ సురేఖ, కార్యదర్శి పి.నిర్మల, గ్రేడ్ 2 కార్యదర్శులు రాము, అంజిత్‌రావు, నాయకులు రాజేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.